



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబర్ 1, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## డిజిటల్ కార్డులపై 3 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన

### అధికారుతో మరోమారు సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : కుటుంబ డిజిటల్ కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటో తీయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధరించాలన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.




.. వివరాలు 2లో

## శని, ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి?

కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా

- చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే
- హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం
- వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా





## పశ్చిమాసియా పరిణామాలు

### నెతన్యాహుతో మోడీ సంభాషణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 : కొంతకాలంగా లెబనాన్‌లో వరుస దాడులు చేపట్టి.. హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా సహా కీలక కమాండర్లను ఇజ్రాయెల్ హతమార్చిన విషయం తెలిసిందే. దీంతో పశ్చిమాసి యాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ ద్వారా సంభాషించారు. పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాలపై చర్చించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాల పై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడాను. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదు. స్థానికంగా ఉద్రిక్తతలు తీవ్రతరం కాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు బందీలందరిని సురక్షితంగా విడుదల చేయడం చాలా ముఖ్యం. వీలైనంత త్వరగా శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణ ప్రయత్నాలకు మద్దతు ఇచ్చే విషయానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.




## హామీలు మరచిన కాంగ్రెస్

- రుణామఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇందిరాపార్క్ వద్ద దర్నాలో బిజెపి నేతల విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్ 30 : ఇచ్చిన హామీలు మరిచావా? మరిచిపోయినట్లు నటిస్తున్నావా'.. అంటూ భాజపా శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపిం చారు. రైతు హామీల సాధన కోసం భాజపా ప్రజా ప్రతినిధులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష చేపట్టారు. రేపు ఉదయం పదకొండు

మిగతా 5 లో

## అవినీతితో కంపు కొడుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు

హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

.. 6లో

## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

- శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు
- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు
- ప్రస్తుత పరిస్తితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

.. 5లో



ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు

## భావోద్వేగం

- డీఎస్సీ ఫలితాల విడుదల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి
- అభ్యర్థుల కుటుంబాల్లో దసరాకు ముందే పండగని వ్యాఖ్య
- 9వ తేదీన ఎల్బీస్టేడియంలో నియామక పత్రాలు అందజేత
- నేటి నుంచి ధ్రువపత్రాల తనిఖీ.. 1:1 నిష్పత్తిలో ఎంపిక
- తర్వాత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వెబ్ ఆప్షన్లు.. పోస్టింగ్



హైదరాబాద్, సెప్టెంబరు 30 : ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదని భావోద్వేగ ం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగం అనే అంశం తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉందని, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమం సాగిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. సోమవారం డీఎస్సీ%-%2024 ఫలితాలను సచివాలయంలో రేవంత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేవలం ఒకసారి డీఎస్సీ నిర్వహించి 7,857 పోస్టులు భర్తీ చేశారని, తమ ప్రజా ప్రభుత్వం పది నెలల్లోనే 11,062 పోస్టులకు డీఎస్సీ నిర్వహించిందని తెలిపారు. ప్రతి పోస్టుకు 1:3 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేపడతామని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామని, ఆయా అభ్యర్థుల కుటుంబాల్లో దసరా పండగకు ముందే పండగ వాతావరణం నెలకొనేలా చేస్తామని పేర్కొన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత టెట్ నిర్వహించాలని నిరుద్యోగుల నుంచి విజ్ఞప్తి వస్తే మరోసారి టెట్ నిర్వహించామని, ఫలితంగా డీఎస్సీ రాసేందుకు అదనంగా 1,09,168 మంది అభ్యర్థులు అర్హత సాధించారని గుర్తుచేశారు. డీఎస్సీ రాత పరీక్షలను జూలై 18వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు 26 సెషన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీ, టెట్ నిర్వహణలో సమర్థంగా వ్యవహరించారని, బాగా కష్టపడ్డారని విద్యా శాఖ అధికారులను అభినందించారు. కాగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు రేవంత్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)



## ఇవేం కూల్చివేతలు?

### హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. ప్రభుత్వ భూములను కాపాడే పద్ధతి ఇది కాదు

- రికార్డులు పరిశీలించకుండా కూల్చివేతకు యంత్రాలివ్వడమేంటి?
- హైకోర్టునూ కూలుస్తామని యంత్రాలు అడిగితే ఇచ్చేస్తారా?
- రాజకీయ బాస్‌లు చెప్పినట్లు చేస్తే ఇబ్బందుల్లో పడతారు.. ఇలాగైతే జైళ్లకు..
- ఆదేశాలు పాటించకుంటే హైడ్రా జీవోపై స్టే.. ట్రాఫిక్ రద్దీపై ఏం చర్యలు తీసుకున్నారు?
- కావూరి హిల్స్, అమీన్‌పూర్‌కు మధ్య వివక్షేల?.. పెద్దలను వదిలేసి.. పేదలను కొడుతున్నారు
- కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేస్తాం.. సహజ న్యాయసూత్రాలు అంటే తెలియదా?
- హైడ్రా కమిషనర్ రంగనాథ్, అమీన్‌పూర్ తహసీల్దార్ రాధపై ధర్మాసనం ఫైర్

హైదరాబాద్, సెప్టెంబరు 30 : అక్రమ నిర్మాణాల పేరుతో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న తీరు పట్ల హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు విరుద్ధంగా ఆదివారం కూల్చివేతలు చేపట్టడమేంటని ప్రశ్నించింది. కూల్చివేతల సమయంలో సహజ న్యాయసూత్రాలను కూడా పాటించడంలేదని తప్పుబట్టింది. రికార్డులు పరిశీలించకుండానే.. తహసీల్దార్ అడిగారంటూ కూల్చివేతలకు సిబ్బందిని, యంత్రాలను ఎలా కేటాయిస్తారంటూ హైడ్రా కమిషనర్‌పై మండిపడింది. హైకోర్టు భవనాన్ని కూల్చివేస్తామంటూ చార్మినార్ తహసీల్దార్ యంత్రాలు అడిగితే ఇస్తారా? అని

(మిగతా 2వ పేజీలో)

# ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు భావోద్వేగం



తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు వేర్వురుగా ఉండటంతో పిల్లల్లో ఆత్మనూన్యత భావం ఏర్పడదని, దానిని తొలగించి వారి సమగ్ర వికాసానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరి ంచారు. ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో రూ.వంద కోట్లతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కొడంగల్, మధిర నియోజక వర్గాల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైందని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కోళ్ల షెడ్లు, అద్దె గృహాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేసిందని, కనీస మౌలిక వసతులు కల్పించలేదన్నారు. గత ప్రభుత్వం ఏళ్ల తరబడి టీచర్ల పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదని.. తాము అధికారంలోకి వచ్చాక వివాదాలకు తావు లేకుండా 34,706 మంది టీచర్లకు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టామని చెప్పారు.

**నియామకాలే లక్ష్యంగా !**

నిరుద్యోగులకు అండగా నిలవడం, ఉద్యోగ నియామకాలే లక్ష్యంగా తాము అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే 30వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని సీఎం పేర్కొన్నారు. ఉపాధ్యాయ పోస్టల భర్తీని 65 రోజుల్లోనే పూర్తి చేస్తున్నట్టు ప్రకటించారు. గ్రూప్ 1, 2, 3 పోస్టులను అంగడీ సరకుల్లా మార్చిన పీఎస్‌సీని ప్రక్షాళన చేశామన్నారు. ఎటువంటి లోపాలు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే గ్రూపు%-%1 ఫలితాలను ప్రకటించి, వారిని కూడా తెలంగాణ పున ర్ నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తామన్నారు. మొత్తంగా మొదటి ఏడాదిలోనే 60వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సంఖ్యతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో మూసేయబోమని చెప్పారు. 317 జీవో సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణపై ప్రత్యేక కమిటీని వేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. ఏ విభాగంలో కూడా ఖాళీ పోస్టు లేకుండా నియామకాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర, తుమ్మల, పొంగులేటి, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యా శాఖ కమిషనర్ నరసింహారెడ్డి, అదనపు డైరెక్టర్ లింగయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేటి నుంచి ధ్రువీకరణ పత్రాల పరిశీలన**

ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా మంగళవారం నుంచి 5వ తేదీ వరకు జిల్లాల వారీగా అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు సోమవారం అధికారులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు సంబంధించి అభ్యర్థులకు ఈ%-%మెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇస్తారు. ప్రతి పోస్టుకు ముగ్గురి చొప్పున అంటే... 1:3 నిష్పత్తిలో ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను నిర్వహి స్తారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం ప్రతి పోస్టుకు ఒక్కరి చొప్పున అంటే... 1:1 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేస్తారు. డీఈవోల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరుగనుంది. 1:1 జాబితాలో ఎంపికైన అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వెబ్ ఆప్షన్లను తీసుకుంటారు. ఈ వెబ్ ఆప్షన్ల ఆధారంగా పోస్టింగ్‌లను ఇస్తారు. ఆ లోపు అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను జారీ చేయనున్నారు.

**డీఎస్సీ వివరాలు**

మొత్తం 11,062 పోస్టుల భర్తీకి 2024, ఫిబ్రవరి 29న నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ పోస్టుల కోసం మొత్తం 2,79,838 మంది అభ్యర్థులు దరఖాస్తులను చేసుకున్నారు. జూన్ 18 నుంచి ఆగస్టు 5వ తేదీల మధ్య 26 సెషన్స్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)లను నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 2,46,584 మంది అభ్యర్థులు అంటే... 88.11 శాతం మంది హాజరయ్యారు. అనంతరం ప్రాథమిక కీని విడుదల చేశారు. ఈ కీపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి తుది కీని విడుదల చేశారు. ఈ తుది కీపై కూడా కొన్ని అభ్యంతరాలు నమోదయ్యాయి. దాంతో మళ్లీ ఈ అభ్యంతరాలను పరిశీలించి సోమవారం ఫలితాలను వెల్లడించారు. జిల్లాల వారీగా జనరల్ ర్యాంకుల జాబితాను ప్రకటించారు. ఈ ఫలితాలను https://schooledu.telangana.gov.in అనే వెబ్‌సైట్‌లో అభ్యర్థులు పరిశీలించుకోవచ్చు.

# ఇవేం కూల్చివేతలు?

ప్రశ్నించింది. కోర్టు తీర్పులను ఉల్లంఘించి వ్యవహరిస్తే జైలుకు వెళ్తారని హెచ్చరించింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేటలో ఓ ప్రైవేటు ఆస్పత్రి భవనాన్ని ఆదివారం (ఈ నెల 22న) కూల్చివేయడంపై దాఖలైన పిటిషన్‌పై హైడ్రా కమిషనర్, అమీన్‌పూర్ తహసీల్దార్ స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ ప్రత్యక్షంగా, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వర్చువల్‌గా కోర్టు ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. వారిని దాదాపు గంటన్నరపాటు ప్రశ్నించిన జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం.. హైడ్రా తీరు పట్ల తాము సంతృప్తిగా లేమని, ప్రభుత్వ భూములను రక్షించే పద్ధతి ఇది కాదని వ్యాఖ్యానించింది. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత కూల్చివేతలు చేపట్టరాదన్న ప్రాథమిక విషయం తెలియకపోవడమేంటని విస్మయం వ్యక్తం చేసింది. "పొలిటికల్, ఎగ్జిక్యూటివ్ బాస్‌లు చెప్పినట్లు చేస్తే చాలా ఇబ్బందుల్లో పడతారు. వారిని సంతృప్తి పరిచేందుకు చట్టాలను ఉల్లంఘించొద్దు. మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. మా తీర్పులను ఉల్లంఘిస్తూ ఇలాగే వ్యవహరిస్తే చంచల్‌గూడ, చర్లపల్లి జైళ్లకు వెళ్తారు. ప్రభుత్వ భూములను రక్షించే విధానం ఇది కాదు. చట్టాలను, తీర్పులను ఉల్లంఘిస్తూ ఏం సాధిద్దామనుకుంటున్నారు? రాత్రికి రాత్రే అంతా మారిపోతుందని భ్రమ పడుతున్నట్లున్నారు! ఈ దేశంలో సహజ న్యాయసూత్రాలు ఉన్నాయని తెలుసా? వ్యక్తి చనిపోయే ముందూ చివరి కోరిక ఏంటని అడుగుతారు. భవనం కూల్చేముందు యజమానికి చివరి అవకాశం ఇవ్వరా? ప్రస్తుత కేసులో విద్యుత్ కనెక్షన్ కట్ చేయడంపై స్టే ఉంది. భవన నిర్మాణ అనుమతుల రద్దుపై స్టే ఉంది. అవేవీ పట్టించుకోకుండా ఎలా కూలుస్తారు?"అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

**ఆ గడువు పూర్తికాకుండానే కూల్చేస్తారా?**

48 గంటల్లో భవనాన్ని ఖాళీ చేయాలంటూ శనివారం సాయంత్రం నోటీసు ఇచ్చి.. గడువు పూర్తికాకముందే ఆదివారం ఉదయం 7.30 గంటలకు కూల్చివేశారని హైకోర్టు గుర్తు చేసింది. తహసీల్దార్ ఆదివారం విధుల్లో ఉండటమేంటని ప్రశ్నించింది. "ఉదయం 7.30 అల్పాహారం కూడా పూర్తికాదు. ఇది కక్షతో, కుట్రపూరితంగా చేపట్టిన చర్య కాదా? నోటీసు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటారా? ఇలాగే చేస్తే సూమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి విచారిస్తాం. అసలు తహసీల్దార్‌కు సర్వే, దాని విధానం ఏంటో తెలుసా? హైడ్రా ఏర్పాటు జీవో 99లో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకున్నారు. హైడ్రాకు ట్రాఫిక్, విపత్తు నిర్వహణ వంటి అనేక విధులు ఉన్నాయి. కానీ, కేవలం కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సహా నిర్దేశించిన ఇతర విధుల విషయంలో ఏం చర్యలు తీసుకున్నారు? మాదాపూర్ వంటి ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌లో ఉండాల్సిన పరిస్థితి ఉంది. చెరువుల చుట్టుపక్కల భూములు కొనాలంటే భయపడాలని మీరు (రంగనాథ్) ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లు న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. మీరు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలనుకుంటున్నారా? మేం అమీన్‌పూర్ గురించి మాట్లాడుతున్నాం.. కావూరి హిల్స్ వరకు రాలేదు. అడిగిన దానికి సమాధానం చెప్పండి. పెద్దలను వదిలేసి పేదలను కొడుతున్నారు. వివక్ష చూపుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. హైడ్రా ఏర్పాటు అభినందనీయం. కానీ, వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరం. హైడ్రా జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాగే వ్యవహరిస్తే జీవోపై స్టే ఇస్తాం" ధర్మాసనం హెచ్చరించింది.




**మూసీపై 20 లంచ్‌మోషన్ పిటిషన్లు**

మూసీ రివర్‌బెడ్ ఖాళీ చేయిస్తామంటూ సర్వే చేపడుతుండటంపై హైకోర్టుకు పిటిషన్లు వెల్లువలా వస్తున్నాయని ధర్మాసనం తెలిపింది. కేవలం సోమవారం ఒక్కరోజే మూసీ కూల్చివేతలకు సంబంధించి దాదాపు 20 లంచ్‌మోషన్‌లు ఇచ్చినట్లు పేర్కొంది. రిజిస్టర్డ్ సేల్‌డీడ్, భవన నిర్మాణ అనుమతులు, కోర్టు స్టే ఉత్తర్వులు పరిశీలించకుండా చర్యలు తీసుకోవడమేంటని తప్పుబట్టింది. "ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపించింది. అక్రమ నిర్మాణాలుగా తేల్చిన తర్వాత రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు? పంచాయతీ, మునిసిపాలిటీ, జీహెచ్‌ఎంసీ ఎలా అనుమతులు ఇస్తాయి? ఒక శాఖ అనుమతులు ఇచ్చి.. మరో శాఖ కూల్చివేయడమేంటి? రిజిస్ట్రేషన్ జరగకుండా రిజిస్ట్రార్‌కు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత లేదా? ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు అంటున్నారు. ఓఆర్ఆర్ పరిధిలో ఒక్క చెరువుకు కూడా ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వకుండా, సర్వే చేయకుండా అక్రమ నిర్మాణాలుగా ఎలా తేలుస్తారు ? నల్లకుంట, బతుకమ్మ కుంట ఇప్పుడు ఉన్నాయా?" అని ప్రశ్నించింది. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమాధానమిస్తూ.. ఓఆర్ఆర్ పరిధిలో 2,500 చెరువులు ఉండగా 1,320 చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్లు, 138 చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. కోర్టు పట్ల అత్యంత గౌరవం ఉందని, తహసీల్దార్ అడిగినందునే మెన్ అండ్ మెషినరీ ఇచ్చామని, తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. అలాగే మూసీ సుందరీకరణ, కూల్చివేతలు, తరలింపుపై హైడ్రాకు సంబంధం లేదన్నారు. ప్రస్తుతం ఉన్నవాటిని రక్షించుకోవాలని తాము ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అయితే అసాధారణ కేసుల్లో మాత్రమే తాము అధికారుల హాజరుకు ఆదేశిస్తామని, ఇది అసాధాణ కేసు అని ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబరు 15కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి (స్టేటస్‌కో) కొనసాగించాలని.. కౌంటర్లు దాఖలు చేయాలని పేర్కొంది.

# తిరుమల లడ్డూపై మీ వైఖరేమిటి?

మరో పిటిషన్ సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకు వచ్చింది. అయితే.. ఆ మూడు పిటిషన్లతోపాటు తన పిటిషన్‌ను సైతం కలిపి విచారించాలని సురేశ్ చవాంకే తరఫున సీనియర్ న్యాయవాది సోనియా మాథుర్ కోరారు. స్వతంత్ర సంస్థతో దర్యాప్తును ఆయన కోరుతున్నారు. సురేశ్ చవాంకే విజ్ఞప్తి మేరకు ధర్మాసనం నాలుగు పిటిషన్లనూ కలిపి విచారించింది. సుబ్రమణ్య స్వామి తరఫున సీనియర్ న్యాయవాది రాజశేఖర్ రావు, వైవీ సుబ్బారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి, సురేశ్ చవాంకే తరఫున సీనియర్ న్యాయవాది సోనియా మాథుర్, ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, టీటీడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హాజరయ్యారు. ఈ పిటిషన్ మొత్తం ప్రపంచంలో నివసించే కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చ్టేసదని, ఎంతోమంది మనోభావాలకు సంబంధించినదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశంపై బహిరంగ ప్రకటనలు చ్టేసటప్పుడు ఆచితూచి వ్యవహరించాలని సూచించింది. టీటీడీలో లడ్డూల తయారీకి కల్తీ నెయ్యి వాడినట్టు సీఎం చంద్రబాబు బహిరంగంగా ఆరోపణలు చేయడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కేసు విచారణలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి ఇలాంటి ప్రకటనలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పరీక్షలు జరిపిన తర్వాత నెయ్యిని తిరస్కరించినట్టు, ప్రయోగశాలల నివేదికలు కూడా అదే విషయాన్ని ప్రాథమికంగా నిర్ధారించాయని న్యాయస్థానం గుర్తు చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ప్రకటన ప్రకారం కల్తీ నెయ్యిని ఏనాడూ ఉపయోగించలేదని కొన్ని పత్రికలు నివేదించాయని ధర్మాసనం స్పష్టం చేసింది. మీరు రాజ్యాంగబద్ధమైన పదవిని నిర్వహిస్తున్నప్పుడు.. దేవుళ్లను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఆశిస్తున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు.

**రెండు ట్యాంకర్లను ఎన్‌డీడీబీకి పంపాం : సిద్ధార్థ లూథ్రా**

టీటీడీ తరఫున వాదించిన సిద్ధార్థ లూథ్రా.. జూన్‌లో పంపిణీ చేసిన నెయ్యి, అలాగే జూలై నాలుగు వరకూ అదే కంపెనీ సరఫరా చేసిన నెయ్యిని పరీక్షలకు పంపలేదని తెలిపారు. జూలై 6,12 తేదీల్లో రెండు ట్యాంకర్లలో కంపెనీ పంపిన నెయ్యిని ఎన్‌డీడీబీ పరీక్షల కోసం పంపినట్టు ఆయన వివరించారు. ఈ నమూనాల ప్రకారం నెయ్యి కల్తీ అయినట్టు తెలిసిందన్నారు. జూన్‌లోనూ, జూలై 4 వరకు సరఫరా చేసిన నెయ్యినీ లడ్డూల తయారీకి ఉపయోగించినట్టు ఆయన తెలిపారు. ఈ అంశం పై దర్యాప్తు తప్పనిసరి అని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ పడిందని, ఈ మేరకు సెప్టెంబరు 25న దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చ్టేసందుకు సిట్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. దర్యాప్తు జరుగుతున్న క్రమంలో రా జ్యాంగ హోదాలో ఉన్న ముఖ్యమంత్రి ప్రకటన చేయడం మంచిది కాదని కోర్టు అభిప్రాయ పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌నే కొనసాగించాలా? లేదా కేంద్ర దర్యాప్తు అవసరమా అనేది సొలిసిటర్ జనరల్ గురువారంలోపు తమకు తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అదేరోజుకు కేసు విచారణను వాయిదా వేసింది.

# సిద్ధూపై ఈడీ కేసు

ఖరీదైన ప్రాంతంలో ఆమెకు 14 ప్లాట్లను కేటాయించింది. దీంట్లో అవినీతి, అధికార దుర్వినియోగం జరిగినట్టు ఆరోపణలున్నాయి. ఈ కేసులో సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి మంజూరు చేశారు. దీన్ని సిద్ధూ హైకోర్టులో సవాల్ చేసినా చుక్కెదురైంది. అనంతరం బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు ఆయనపై లోకాయుక్త పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దాని ఆధారంగా సిద్ధరామయ్య తదితరులపై ఈడీ సోమవారం కేసు నమోదు చేసింది. విచారణకు రావాలంటూ ఆయనకు సమన్లు జారీ చేసే వీలుంది. అలాగే ఆస్తులను కూడా అటాచ్ చేయవచ్చు.

**14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేస్తా : ముడా కమిషనర్‌కు పార్వతి లేఖ**

మైసూరు: భూపరిహారంగా ముడా తనకు కేటాయించిన 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేందుకు కర్నాటక సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతి ముందుకు వచ్చారు. ఈ మేరకు ముడా కమిషనర్‌కు సోమవారం ఆమె లేఖ రాశారు. మైసూరు కేసరే గ్రామంలో తనకు చెందిన 3.16 ఎకరాల భూమిని ముడా తీసుకొని.. విజయనగర లేఔట్ ఫేజ్-3, ఫేజ్-4లో తనకు 14 ప్లాట్లను కేటాయించిందని ఆమె వివరించారు. 'సేల్ డీడ్‌ను రద్దు చేయడం ద్వారా నేనీ 14 ప్లాట్లను తిరిగి ఇచ్చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ముడా ఈ ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ దిశగా సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని పార్వతి ముడా కమిషనర్‌ను కోరారు. ముడా కేటాయింపుల్లో సిద్ధరామయ్యపై దర్యాప్తునకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం, లోకాయుక్త పోలీసుల కేసు నమోదు, తాజాగా సోమవారం ఈడీ కేసు నమోదు నేపథ్యంలో.. ప్లాట్లను తిరిగి ఇచ్చేయాలని పార్వతి నిర్ణయం తీసుకున్నారు.

# నేరస్థులను వదలొద్దు

తెలిసింది. ఇలాంటి దోపిడీతో పాటు మదనపల్లె ఫైల్స్ లాంటివి రాష్ట్రంలో చాలా చోట్ల ఉన్నాయని, పోలీసు శాఖ సీరియ స్‌గా తీసుకోవడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. చిన్న భూకబ్జా అయినా బాధ్యులకు శిక్ష పడేలా చూడాలని, బాధితులకు న్యాయం జరగాలని అన్నట్టు తెలిసింది. మద్యపాన నిషేధం పేరుతో ప్రజల్ని మోసగించి అధికారంలోకి వచ్చిన జగన్.. వేల కోట్లు ప్రజల నుంచి పీల్చేశారని, అవినీతి సొమ్ము మొత్తం కక్కిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆస్కారం ఉండదన్నారు. ఈ కేసులో కొంత పురోగతి సాధించామని, ఏపీ బేవరేజెస్ కార్యాలయంలో జరిపిన సోదాల్లో భారీగా డాక్యుమెంట్లు సీజ్ చేశామని ఈ సందర్భంగా సీఐడీ ఏడీజీ చెప్పినట్టు తెలిసింది. సైంటిఫిక్, డిజిటల్ ఎవిడెన్స్‌తో బాధ్యులకు కోర్టుల్లో శిక్షలు పడేలా ఉచ్చు బిగించాలని సీఎం సూచించినట్లు సమాచారం.



# పాఠ్యపుస్తకాల్లో రాజకీయాలొద్దు

## సాల్ట్ ప్రాజెక్టు ద్వారా టీచర్లకు శిక్షణ: మంత్రి లోకేశ్

అమరావతి, సెప్టెంబరు 30 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఎస్జీటీలకు సాల్ట్ ప్రాజెక్టు ద్వారా శిక్షణ ఇప్పించాలని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. తద్వారా టీచర్లలో కెపాసిటీ బిల్డింగ్ జరగాలన్నారు. పాఠశాల విద్యాశాఖపై సోమవారం ఉండవల్లిలోని నివాసంలో సమీక్ష నిర్వహించారు. స్టూడెంట్ కిట్ బాలురు, బాలికలకు ఒకేవిధంగా ఉండాలని సూచించారు. పాఠ్యపుస్తకాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయపరమైన రంగులు, కంటెంట్ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు శిక్షణ పూర్తి కావాలని సూచించారు. పాఠశాలల్లో సౌకర్యాలు, ఫలితాల మెరుగుదలలో ఆ కమిటీల భాగస్వామ్యం అర్థవంతంగా ఉండాలన్నారు. పాఠశాలల నిర్వహణపై అభిప్రాయ సేకరణ కోసం ప్రత్యేకంగా యాప్ రూపొందించాలని ఆదేశించారు. ఈ యాప్‌లో మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు చేయాల్సిన పనులు టీచర్లు చేయొద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేల కోట్లు ఖర్చు చేస్తున్నా విద్యార్థుల హాజరు 70 శాతంగానే ఉందని, దీనికి కారణాలు గుర్తించి హాజరు శాతం పెంచడానికి చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో ఉన్నతాధికారులు కోన శశిధర్, వి.విజయరామరాజు, కృతికా శుక్లా, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# నిర్మలకు ఊరట
# దర్యాప్తుపై హైకోర్టు స్టే

బెంగళూరు: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఊరట లభించింది. ఈడీని అడ్డం పెట్టుకొని వ్యాపారవేత్తలను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల పేరిట కోట్లాది రూపాయలు వసూలు చేశారనే కేసులో నిర్మల, ఇతరులపై సాగుతున్న దర్యాప్తుపై కర్నాటక హైకోర్టు సోమవారం స్టే విధించింది. నిందితుల్లో ఒకరైన బీజేపీ నేత నళిన్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ ఎం.నాగప్రసన్న దర్యాప్తుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. తదుపరి విచారణను అక్టోబరు 22కు వాయిదా వేశారు. ఆదర్శ్ ఆర్ అయ్యర్ చేసిన ఫిర్యాదు మేరకు.. స్పెషల్ కోర్టు ఆదేశాలతో నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఈడీ అధికారులపై శనివారం ఎఫ్ఐఆర్ నమోదైంది. భారతీయ న్యాయసంహిత సెక్షన్ 384 (బెదిరించి డబ్బు గుంజడం), 120బి (నేరపూరిత కుట్ర), సెక్షన్ 34 కింద వీరిపై కేసు నమోదైంది.



## నిరుపేద మైనార్టీ కుటుంబానికి ఆర్థిక చేయూత

## 5000/వేల ఆర్థిక సహాయాన్ని అందించిన డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన షేక్ నసీరుద్దీన్ బ్రెయిన్ ట్యూమర్ తో ఇటీవల మరణించగా ఆ నిరుపేద మైనార్టీ కుటుంబాన్ని పరామర్శించి, వారికి 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా డా, ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ షేక్ నసీరుద్దీన్ మరణించడం బాధాకరమని అన్నారు తాను గ్రామంలో అందరిని పేరు పెట్టి పలకరిస్తూ ఎంతో ఆప్యాయంగా ఉండే మంచి వ్యక్తి అన్నారు షేక్ నసీరుద్దీన్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు

## ఎల్ బి నగర్ నుంచి హయత్ నగర్ మెట్రో రైల్ రెండో దేశ పనులకు సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ హర్షణీయం

### - శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత: బండారు సుధాకర్ రెడ్డి

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి



మెట్రో రైల్ రెండవ దశ (డి పి ఆర్ )ల పురోగతిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ సీనియర్ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశంలో మెట్రో రెండవ దశ ఎల్ బి నగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలోమీటర్లకు పనులు ప్రారంభించాలని మెట్రో అధికారులకు సూచించడం హర్షణ యం అన్నారు శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి, హయత్ నగర్ మెట్రో రాకతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఫ్లైఓవర్ నిర్మాణాలు, ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని రాబోయే రోజుల్లో హయత్ నగర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు బండారు సుధాకర్ రెడ్డి



## కె ఎల్ ఆర్ కు కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం

### -సమస్యలపై భారీగా తరలివచ్చిన జనం

### కిటకిటలాడిన తుక్కుగూడ కార్యాలయం

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి :అమెరిక టూర్ ముగించుకుని వచ్చిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ నేతల ఘన స్వాగతంపలికారు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ సహా సభ్యులు.లికె ఎల్ ఆర్ ని ఘనంగా సన్మానించారు అనంతరం తమ సమస్యలను కేఎల్ఆర్ దృష్టికి తెచ్చేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సమస్యలపై వెంటనే స్పందిన కేఎల్ఆర్...అధికారులు, నాయకులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బొక్క జంగారెడ్డి సహా అధ్యక్షులు, మైనార్టీ మోర్చా సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ససోత్ హీర్యా నాయక్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న

### - భువనగిరి మండల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు సురేంద్ర మోహన్

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 30

జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కునూరు మరియు భువనగిరి మండల నోడల్ అధికారి ధర్మససోత్ హీర్యా గారి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ పి.ఆర్.టి.యు భువనగిరి మండల అధ్యక్షులు సురేంద్రమోహన్ వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు, అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుని వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ. హీర్యా నాయక్ మాస్టర్ అని కొనియాడారు సర్వీస్ మొత్తంలో విద్యార్థులు ఉన్నత స్థానంలోకి వెళ్లాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసిన ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి హీర్యా నాయక్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు, ఉన్నత విద్యా సేవ అంటే చిట్టచివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100% విజయం సాధించారని సభలో మాస్టారు కొనియాడారు భువనగిరి మండల పి ఆర్ టి యు అధ్యక్షులు సురేంద్ర మోహన్ ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా అధ్యక్షులు జలిగామ రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య జిల్లా సీనియర్ నాయకులు వీరారెడ్డి , కొండల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి ఇస్తారి, పి ఆర్ టి యు యాదాద్రి కనకయ్య, స్రవంతి, రమేష్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలువురు అధికారులు పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., రాయికల్ సర్వ సభ్య సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30




30-09-2024 సోమవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి,. రాయికల్ సంఘ ఆవరణలో చైర్మన్ శ్రీ ఏనుగు మల్లారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం యొక్క 2023-24 సం. ఆడిట్ నివేదిక మరియు 1 ఏప్రిల్-2024 నుండి 31 ఆగష్టు 2024 వరకు జమ ఖర్చుల వివరాలు సమర్పించడం జరిగింది.ఈ 2023-24 సం. నికి గాను సంఘం నికర లాభం 15315291.14 /- సాదించింది.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., రాయికల్ నందు గల సభ్యుల వాటాదనముపై 10 % డివిడెండ్ చెల్లించేందుకు సంఘ సర్వ సభ్య సమావేశము లో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎస్ ఏ ఓ, ఎల్ టి అప్పులు ఉన్న రైతు సోదరులు సహజ మరణం చెందినచో వారికి దహన సంస్కారాల నిమిత్తం 9 మంది సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10000/- ల చొప్పున మొత్తం 90000/- చెల్లించింది సంఘ సర్వ సభ్య సమావేశము లో ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఋణ మాఫీ వచ్చిన వారికి కొత్తగా పంట అప్పులు (6.20,00,000 ) ఆరు కోట్ల ఇరవై లక్షల రూ.లు, దీర్ఘాకాలిక ఋణాలు 63 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సీజన్ లో సంఘం ఆద్వర్యంలో సి ఎస్ సి సెంటర్ ( కామన్ సర్వీస్ సెంటర్ ) ప్రారంబించమని తెలిపారు. అనంతరం ఇటీవల ఏనుగు సరోజన మూటపెల్లి సభ్యురాలు చనిపోయి నందున ఆమె భర్తకు 10000/- రూ.లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మార్కండేయ, పాక్స్ వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి, డైరెక్టర్స్ కుర్మ రాము, కైరం రమణ, కొల్ల నారాయణ, పాలడుగు నరహింహా రెడ్డి, , గుండ నరేష్, భేతి లక్ష్మి, మండల వసంత, బోడ భూమరాజం, , సీఈఓ ఎలిగిటి రవికుమార్ మరియు సంఘ సిబ్బంది, సభ్య రైతులు తదితులు పాల్గొన్నారు.

## రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి - శ్రీరాములు అందెల

**బీఆర్ఎస్ ది అరాచక పాలనైతే.. కాంగ్రెస్ ది రాక్షస పాలన -**

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలని వెంటనే అమలు చేయాలి -**

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి :



రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు తెలంగాణ భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమంలో భాగంగా రైతులకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి రైతన్నలను మోసం చేసిందని అన్నారు. ఒకే సంతకంతో 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని నాడు రేవంత్ రెడ్డి వరంగల్ రైతు డిక్లరేషన్ లో హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి రైతాంగాన్ని మోసం చేశారని, రైతుల ఓట్లతో గద్దెనికి వాళ్లనే మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు మరి అదే రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. నా మహేశ్వరం నియోజకవర్గం లో గత ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి ఫార్మసిటీ పేరుతో వారి భూములు గుంజుకున్నారని మళ్ళీ ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి భూములు లాక్కుంటున్నారని అన్నారు. రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి, ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిజెపి రైతన్నల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని, ప్రభుత్వం మెడలు వంచి హామీలు నెరవేరేవరకు రైతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి ,తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు మంద పాండు, కిసాన్ మోర్చా నాయకులు బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య విద్యార్థుల స్వచ్ఛత హే సేవ ర్యాలీ లో పాల్గొన్న..బానోత్ సుజాత నాయక్

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి :ప్రతి కాలనీలో పరిశుభ్రత పాటించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ కాలనీవాసులను కోరారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హే సేవ అనే కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి శానిటేషన్ డి ఈ నగేష్ నాయక్ ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ వివిధ కాలనీలలో శ్రీ చైతన్య విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి కాలనీవాసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మాట్లాడుతూ ప్రతి గృహస్తులు చెత్తను తడి పొడి చెత్తను వేరు చేసి జిహెచ్ఎంసి ఆటోలకు అందించాలని చెత్తను రోడ్డుపై వేయడం వల్ల అది మురుగుగా మారి దుర్వాసనతో పాటు దోమల బెడద అనారోగ్యాల బారిన పడతారని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆ ప్రాంతమంతా ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత సేవ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శానిటేషన్ జవాన్ శంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫ్రీ- ఎంబిబిఎస్ సీటు సాధించిన ఇడుకుల్ల గాయత్రి

### డాక్టర్ కావాలన్నా లక్ష్యంతో చదివి లక్ష్యాన్ని చేరుకున్న గాయత్రి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మెడికల్ షాప్ నిర్వాహకులు ఇడుకుల సురక్షితం-సరిత దంపతుల కూతురు ఇడుకుల గాయత్రి పటేల్ చెరువులోని మహేశ్వర మెడికల్ కాలేజీలో ఫ్రీ ఎంబిబిఎస్ సీటు సాధించింది, గాయత్రి తండ్రి ఇడుకుల్ల సురక్షితం ఈ సందర్భంగా మాట్లాడుతూ మా అమ్మాయి డాక్టర్ కావాలనై లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ఇష్టంతో చదివిందని తను ఎంచుకున్న లక్ష్యాన్ని చేరిందని తెలిపారు, సంస్థాన్ నారాయణపురం గ్రామ పెద్దలు గాయత్రిని అభినందించారు



## విదార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేటర్ గంపా నాగేశ్వర్ రావు చే ఇంపాక్ట్ సదస్సులో ఉత్తమ ట్రైనర్ అవార్డు గ్రహిత వ్యక్తిత్వ వికాస నిపుణులు సుధీర్ విఆర్ డి చే భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్, నైతిక విలువలపై విదార్థులకు చక్కని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు సుదీర్, ప్రధానోపాద్యాయురాలు ఉమ్మెంతల వెంకటరమణి, తాజా మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, మహేష్, సురేష్, వేణు, సంజీవ్, హుస్సేన్, రాజగోపాల్, శంకరయ్య, కమరుద్దీన్, పుష్పలత, శైలజ, సరోజిని మరియు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.



## యం.ఈ.వో శ్రీపతి రాఘవులు కు ఘన సన్మానం

### భగవద్గీత ప్రదానం చేసిన ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30

రాయికల్ మండల విద్యాశాఖాధికారి గా నియమితులైన మండల్ నోడల్ అధికారి శ్రీపతి రాఘవులు నియామకం కావడంతో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించి భగవద్గీత ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదక్షత, అకుంఠిత దీక్ష కలిగి ఎందరో విద్యార్థులను ఉత్తములు గా తయారు చేసారని, విద్యారంగంలో ఎనలేని సేవలు చేసారని, చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పి.ఆర్.టి.యు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్, టి.పి.యు.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మలకు, జొంగోని రాజేశం, పారిపెల్లి గంగాధర్ , రవీందర్, మల్లేశం, సత్యనారాయణ, శివానందం, గంగాధర్ , పద్మజా, అలీరాజా, లోకిని జమున, తిరుమల, వనిత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



## కెఎల్ఆర్ కు కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం

### సమస్యలపై భారీగా తరలివచ్చిన జనం

### కిటకిటలాడిన తుక్కుగూడ కార్యాలయం.

తుక్కుగూడ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 30 : అమెరిక టూర్ ముగించుకుని వచ్చిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ సహా సభ్యులు.అనంతరం సమస్యలను కేఎల్ఆర్ దృష్టికి తెచ్చేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సమస్యలపై వెంటనే స్పందిన కేఎల్ఆర్... అధికారులు, నాయకులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బొక్క జంగారెడ్డి సహా అధ్యక్షులు, మైనార్టీ మోర్చా సభ్యులు భారీగా పాల్గొన్నారు.



## పదవి విరమణ వీడ్కోలు

సంతోష్ నగర్ వార్త మిర్రర్ : సంతోష్ నగర్ పోలిస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మీర్జా నయిముద్దీన్ బేగ్ పదవి విరమణ చేశారు. ఈ సంధర్భంగా స్టేషన్ లో ఇన్స్పెక్టర్ కె సత్యనారాయణ , ఎస్ఐలు, సిబ్బంది నయిమ్ముద్దీన్ బేగ్గ్ కు ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించి వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సంధర్భంగా సంతోష్ నగర్ ఇన్స్పెక్టర్ కె సత్యనారాయణ మాట్లాడుతు.. పదవీ విరమణ అనేది ఉద్యోగానికే కానీ.. సేవలకు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డ్ మెంబర్ సమీర్, ఎస్సై లు రవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ప్రగతిలో ఘనంగా ముందస్తు మహా బతుకమ్మ,దసరా వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు మహా బతుకమ్మ వేడుకలు ఎంతో హార్షోల్లాసంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలను తయారు చేసి, పాటలు పాడుతూ ప్రదర్శన నిర్వహించారు. మహా బతుకమ్మను ప్రత్యేకంగా తయారు చేసి, సాంప్రదాయ నృత్యాలతో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.... బతుకమ్మ తొమ్మిది రోజుల పండగని, ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై కదుల బతుకమ్మతో ముగుస్తుందని, బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా జరుపుకునే పూల పండుగ అని, తొమ్మిది రోజులపాటు జరిగే ఈ వేడుకలు ఈ సంవత్సరం అక్టోబర్ 2న ప్రారంభమై, అక్టోబర్ 10న సద్దుల బతుకమ్మతో ముగుస్తాయనీ, రాముడు రావణాసురుడిపై సాధించిన విజయానికి ప్రతీకగా, పాండవులు కౌరవులపై సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ చేసుకుంటామని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నవదుర్గ ల నాట్యం, కల్కి అవతారం నృత్యం, అయిగిరి నందిని నృత్యం, బతుకమ్మ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

వార్త మిర్రర్ మహేశ్వరం సెప్టెంబర్ 30 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో ఈరోజు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగింది. తరగతులు వారిగా విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి ఆటపాటలతో నృత్యాలతో అలరించారు. అందంగా అలంకరించిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ చందన ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఇన్చార్జి ప్రిన్సిపల్ సంప్రదాయపద్ధంగా స్త్రీలందరూ తెలంగాణలో ప్రకృతిని ఆరాధించి పూలతో గౌరీ దేవతను పూజించే పండుగగా జరుపుకోవడం, ప్రకృతిసిద్ధమైన రంగురంగుల పూలపండుగను జరుపుకోవడం ప్రపంచంలోనే అరుదైన ప్రకృతి పండుగగా అభివర్ణించారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలందరికీ సుఖ శాంతులు, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కళాశాల ఆవరణలో కనుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి సాంస్కృతిక కోఆర్డినేటర్ నరసింహులు గారు సమన్వయకర్తగా నిర్వహించగా అధ్యాపకులు శ్రీమతి శ్రీదేవి, డాక్టర్ జహీదాబేగం, డాక్టర్ శ్రీహరి రెడ్డి, దయానంద్,నరేందర్ రెడ్డి, ప్రవళిక,సుమతి మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు



## బిసి కమ్యూనిటీ హాల్ సందర్శించిన తుక్కుగూడ మునిసిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్

తుక్కుగూడ వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 : తుక్కుగూడ అంగడి బజారు లో అసంపూర్తిగా ఉన్న బిసి కమ్యూనిటీ హాల్ ను .ఈ రోజు తుక్కుగూడ మునిసిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ మరియు కౌన్సిలర్స్,కమీషనర్ సందర్శించటం జరిగింది. గత 4 సంవత్సరాల నుండి ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఆగిపోయి అసంపూర్తిగా ఉన్నది దీని విషయమై తుక్కుగూడ బిసి కులసంఘాల నాయకులు ఛైర్మెన్ దృష్టికి తేవటంతో వెంటనే కమ్యూనిటీ హాల్ సందర్శించి అతి త్వరలో .ఈ కమ్యూనిటీ హాల్ లో మిగిలిన పనులు పూర్తి చేయిస్తానని బిసి సంఘాల సభ్యులకు మునిసిపల్ చైర్మన్ హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో బిసి కులసంఘాల నాయకులు, బీజేపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు




## ప్రగతి పాఠశాలలో గ్రీన్ డే వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు నర్సరీ నుండి 1వ తరగతి విద్యార్థులకు గ్రీన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిత దుస్తువులు ధరించి పాఠశాలకు వచ్చారు. పాఠశాలకు వచ్చేటప్పుడు పిల్లలు హరిత రంగులో గల పండ్లు, ఫలాలు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకొని వచ్చి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించడం కోసం హరిత దుస్తులు ధరించి విద్యార్థులు పాల్గొన్నారనీ, ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు ప్రకృతిని కాపాడే సందేశాన్ని అందించామని అన్నారు. ఈ గ్రీన్ డే వేడుకలు,విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కలిగించడంలో మరియు హరిత భవిష్యత్తు కోసం కృషి చేయడంలో ఒక ముఖ్యమైన వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ కుమార్, ప్రైమరీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు

**భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని**

**అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 30, వార్త మిర్రర్, గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 15 మంది భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు.ఇందులో 04గురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ కి తెలియజేసారు.ముగ్గురు భాదితులు తమ భూమికి సంభందించిన విషయంలో న్యాయం కోరుతూ ఫిర్యాదు చేశారు.ఇద్దరు భాధితులు తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.నలుగురు బాధితులు కుటుంబ కలహాల గురించి నమోదైన కేసుల విషయమై ఫిర్యాదు చేయడమైనది.మరో రెండు ఫిర్యాదులు తమ అసోసియేషన్స్ విషయమై కొంతమంది వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.ఇట్టి భాధితుల విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.





## కెసిఆర్ పాలనలో ప్రజలకు నివాసాలు నిర్మిస్తే - రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల నివాసాలు కూలుస్తున్నారు

### - ప్రజల జోలికి వస్తే ప్రభుత్వాలే కూలిపోతాయి డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో వార్త మిర్రర్ పత్రిక ప్రతినిధితో డా,ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు నివాసాలు నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల నివాసాలను కులుస్తున్నారని ఆరోపించారు. ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వం నడిపిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ లో 70 లక్షల మందికి రైతులకు రుణమాఫీ చేస్తామని 22 లక్షల మందికి రుణమాఫీ చేసి రైతాంగాన్ని మోసం చేస్తూ.! తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు 2500/ ప్రతినెల అందిస్తామని మహిళలను మోసం చేస్తూ.! వృద్ధాప్య పింఛన్ 4000/ అందిస్తామని వృద్ధులను మోసం చేస్తూ.! విద్యార్థినీలకు స్కూటీలు అందిస్తామని, బిసి డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షాన ఉంటదని హామీ ఇచ్చి గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ నిలిపి , బెస్త బోయ కులస్తులకు చాపల పంపిణీ నిలిపివేసి, బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని నిలిపివేసి గత ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేసిన ఎన్నో బీసీల సంక్షేమ పథకాలను నిలిపివేసి బీసీలను మోసం చేస్తూ.! ఎన్నికల హామీలను అమలు పరచకుండా కాలయాపన చేస్తూ కమిషన్ల కాంట్రాక్టు పనుల పైనున్న శ్రద్ధ తెలంగాణ రాష్ట్ర ప్రజల పై లేదన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## ప్రజావాణిలో 17 దరఖాస్తులు వాటిని సత్వరమే పరిష్కరించేందుకు తగు చర్యలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణిలో సుమారు 17 దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు సంబంధిత శాఖల అధికారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. వాటిని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ కు ఒకటి, సబ్ రిజిస్ట్రార్ కు ఒక, దామరచర్ల ఎంపీడీఓకు ఒక, తహసీల్దార్ దామరచర్లకు 4, తహసీల్దార్ మిర్యాలగూడకు ఒక, తహసీల్దార్ మాడ్గులపల్లి కు2, తహసీల్దార్ అనుములకు 1, తహసీల్దార్ పెద్దవూరకు 1, తహసిల్దార్ త్రిపురారంకు 1, పంచాయతీ కార్యదర్శి రామడుగులకు అందజేశారు. ప్రజావాణిలో డిఎఓ శ్రీనివాసశర్మ, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, ఎండీ.సాథత్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎంపీడిఓ శేషగిరిశర్మ, ఐసీడిఎస్ పిఓ ఆర్.మమత, మిషన్ భగీరథ డిఇఇ ఎండీ.అన్వర్ లు పాల్గొన్నారు



## కిష్టంపేట అంగన్వాడీ కేంద్రం లో గ్రాండ్ పేరెంట్స్ డే దినోత్సవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట అంగన్వాడీ కేంద్రం లో సోమవారం రోజు గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధులకు ఉన్నటువంటి హక్కులు కనీస అవసరాలు అయినటువంటి తిండి, వసతి కల్పించడం గూర్చి అవగాహనా కల్పించారు. అనంతరం వయో వృద్ధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు మ్యాకల దివ్య, అన్నపూర్ణ, కార్యదర్శి వేణుగోపాల్, అంగన్వాడీ ఆయాలు, పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు.



## ఆమనగల్,కల్వకుర్తి మార్కెట్ కమిటీలలో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఆమనగల్ మరియు కల్వకుర్తి నూతన మార్కెట్ కమిటీలలో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతిపక్షంలో ఉంటూ అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించామని,పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పిలుపు కార్యక్రమాలను నిర్వహించడమే గాక అనేక ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించామని ఎన్నో కేసులు ఎన్ని ఇబ్బందులు గురిచేసిన పార్టీ జెండా మోసామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తామని వారికి వివిధ స్థాయిలలో స్థానం కల్పిస్తామని తెలియజేశారని గుర్తు చేశారు. కాబట్టి రెండు మార్కెట్ కమిటీలలో ఆయా మండలాల్లో ఉన్నటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజు,ఆమనగల్ మండల అధ్యక్షులు రాజశేఖర్, ఆమనగల్ టౌన్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్,యువజన కాంగ్రెస్ నాయకులు జావేద్,పర్వపాకుల రమేష్,రమేష్ గౌడ్,గొడుగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ శాఖ అధికారులతో విస్తృత సమీక్ష...ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.

కల్వకుర్తి సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశించాడు. కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులు(ఏ ఈ,ఏ ఈ డి)తో సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నాడు.ఇటీవల హైదరాబాద్ లో (సీయండి)ని కలిసి నియోజకవర్గానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరిన విషయం గుర్తు చేశారు. తదుపరి ఇటీవల తలకొండపల్లి మండలం వీరన్నపల్లికి చెందిన 22 యేళ్ళ సుప్రీత్ రెడ్డి ఆకస్మిక మరణానికి చింతిస్తూ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కడ్తాల మండల కమ్లీ గారి భర్త, మండల ముఖ్య నాయకుడు మోత్య నాయక్ దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## పోగొట్టుకున్న ఫోన్ ను బాధితులకు అప్పగించిన హెడ్ కానిస్టేబుల్ నర్సింగ్ రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 ...తార్నాక నుండి ఈసీఐఎల్ కు వెళ్లేందుకు రిటైర్డ్ టీచర్ తార్నాకలో ఆటో ఎక్కాడు. అయితే ఆటో దిగిన చాలాసేపటి తర్వాత తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్టు గుర్తించాడు. వెంటనే ఆయన 100 నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేశాడు. వెంటనే పెట్రోలింగ్ కార్ లో విధులు నిర్వహిస్తున్న లాలాగూడ పి.ఎస్. పోలీసులు రంగంలోకి దిగి తార్నాకలో ఆటోను తనిఖీ చేయగా మొబైల్ ఫోన్ దొరికడంతో మొబైల్ ఫోన్ ను బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ నర్సింగ్ రావు (ఎచ్.సి.9341) ను అధికారుల తో పాటు బాధిత వృద్ధుడు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## మహంకాళి సికింద్రాబాద్ జిల్లాలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం

## జోరుగా జరుగుతుంది...మేకల సారంగపాణి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి

సికింద్రాబాద్,వార్త మిర్రర్ సెప్టెంబర్ 30..... భారతీయ జనతా పార్టీలో యువకులు పెద్ద ఎత్తున సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కులాలు మతాలకు అతీతంగా బిజెపిలో సభ్యత్వం తీసుకుంటున్నారని మేకల సారంగపాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా నరేంద్ర మోడీ గారి మీద అపారమైన నమ్మకంతో, మహిళలు యువకులు రెట్టింపు ఉత్సాహంతో బిజెపిలో చేరుతున్నారని గతంలో కంటే ఎక్కువ మెంబర్షిప్ పూర్తి చేస్తామని సారంగపాణి అన్నారు.టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలు అక్రమాలు అవినీతి ప్రజలు విసిగి వేసారి పోయారని ప్రత్యమ్నాయంగా దేశం కోసం ధర్మం బిజెపిని ఎంచుకుంటున్నారని రానున్న రోజులో బిజెపి దే తెలంగాణలో అధికారం అని నమ్ముతున్నారని సారంగపాణి తెలిపారు. గతంలో నిధులు నీళ్లు నిధులు నియామకాల పేరుతో కెసిఆర్ మోసం చేశాడని అందుకే ఆయనని ఇంటికి పంపించారని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారు నమ్మి ఓటేస్తే దిక్కులేని వారిగా వారి జీవితాలను రోడ్డుపాలు చేస్తున్నారని మేకల అన్నారు. ప్రజల ఇచ్చిన వాగ్దానాలు మరిచి ప్రజా సమస్యలను పక్కదారి మళ్లించడానికి చేయడానికి కుట్రలు చేస్తున్నారని, వారి కష్టాల్లో పేదల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని వారికి అండగా ఉంటుందని మేకల సారంగపాణి తెలిపారు. బిజెపి కార్యకర్తలందరూ గడపగడపకు తిరిగి మహంకాళి సికింద్రాబాద్ జిల్లాలో 3లక్షల మెంబర్ షిప్ చేపిస్తామని సారంగపాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం అవసరమని గుర్తించారని అందుకే బిజెపి



సభ్యత్వంలో అందరు పాల్గొంటున్నారని తెలిపారు. రానున్న ఏ ఎన్నికలైన బిజెపి గెలుపే లక్ష్యంగా సభ్యత్వం సాగుతుందని మా టార్గెట్ ను కంప్లీట్ చేయడమే కాకుండా నిర్మాణాత్మకంగా బిజెపిని తీర్చిదిద్దుతామని మేకల సారంగపాణి అన్నారు.6 గ్యారంటీలు అటకెక్కయని అభివృద్ధికి నిధులు లేవని అక్రమ పద్ధతుల ద్వారా భయాందోళనకు గురి చేస్తూ ప్రజా పోరాటాలను నిర్వీర్యం చేస్తున్నారని కాంగ్రెస్ దానికి సమాధానం చెప్పాలని మేకల సారంగపాణి అన్నారు. నరేంద్ర మోడీ, కిషన్ రెడ్డి సహకారంతో సికింద్రాబాద్ పార్లమెంటులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు నిత్యం అమలు చేస్తున్నామని ప్రజలు పెద్ద ఎత్తున బిజెపిలో చేరాలని సారంగపాణి విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దీపారాధన

## కార్య క్రమంలో పాల్గొన్న విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం వార్త మిర్రర్ తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ లడ్డు ప్రసాదం అపవిత్రత జరగడం వలన స్వామివారికి ప్రాయశ్చిత్తంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు,జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా పూర్ణా మార్కెట్ వద్ద గల శ్రీ దుర్గాలమ్మ వారి దేవా లయంలో విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీపారాధన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి హారతి అందజేశారు అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిమ ను దీపాలతో ప్రత్యేక అలంకరణ చేసి దీపారాధన చేశారు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం తో దీపావళి పండుగలా ఆ ప్రాంతం సంతరించుకుంది. కూటమి శ్రేణులు దీపాలు వెలిగించి గోవింద నామస్మరణ చేశారు ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు,వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు,పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు,జిల్లా నాయకులు, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ లు వార్డ్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు కూటమి శ్రేణులు వీర మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఫుడ్ కోర్టు ఆవరణలో నిర్వహించిన స్వచ్చతా హి సేవా 20024 లో భాగంగా ఈరోజు జైల్ రోడ్ ఫుడ్ కోర్టు లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శానిటరీ సిబ్బందితో కలసి స్వచ్చత కార్య క్రమంలో పాల్గొన్నారు ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చీపురుతో కాసేపు ఫుడ్ కోర్టులో క్లీన్ చేశారు కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ రాజు, జనసేన,బీజీపీ, టీడీపీ శ్రేణులు జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు



# కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరనీ పర్మినెంట్ చేయాలి

### సిఐటియు మహా ధర్నాలో సి.హెచ్.నరసింగరావు డిమాండ్

విశాఖపట్నం వార్త మిర్రర్ రాష్ట్రంలో ప్రభుత్వరంగ పరిశ్రమల్లోనూ, సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వంటి పర్మినెంటేతర కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్.నరసింగరావు డిమాండ్ చేసారు.నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్లెన్స్ ప్రకారం సమాన పనికి సమానవేతనం చెల్లించాలని డిమాండ్తో దేశవ్యాప్తంగా ప్రదర్శనలు, ధర్నాలు చేపట్టాలని సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపుమేరకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులతో మహాధర్నా చేపట్టింది. ధర్నాకు ముందు జివిఎంసి గాంధీవిగ్రహం నుండి ఆర్టీసి కాంప్లెక్స్, సెంట్రల్ పార్కు మీదుగా తిరిగి ధర్నా వద్దకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ధర్నానుద్దేశించి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతితక్కువ వేతనాలు ఇచ్చి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులతో పనులు చేయించుకుంటున్నారు. 1991 తరువాత సరళీకరణ విధానాల పేరుతో పర్మినెంట్ చేయటం నిలుపుదల చేసారు. శాస్వత స్వభావం కలిగిన పనుల్లోనూ పర్మినెంట్ కార్మికులు చేసే పనులన్నీ వీరితో గొడ్డుచాకిరి చేయించుకుంటున్నారన్నారని విమర్శించారు. తెల్లవారి లేస్తే నగరాన్ని అద్దంలాగా ఉంచే మున్సిపల్ కార్మికులను సైతం ఎందుకు పర్మినెంట్ చేయరని ప్రశ్నించారు. ప్రజలనుంతకాలం వీరు ఉంటారని తెలిపారు. పర్మినెంట్ కార్మికుడు చెల్లించే బేసిక్ పే కూడా వీరికి చెల్లించడం లేదు. యజమానుల దయాదాక్షిణ్యాల మీద బ్రతాకాల్సి పరిస్థితి నేడు దాపురించింది. ఉద్యోగం ఉంటుందో లేదో అని ఆందోళన, ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాడ్యువిటీ, ఏరియర్స్, విడిఏ, రిట్కెర్మెంట్ బెనిఫిట్స్ ఏమీ వీరికి వర్తించడం లేదు. పర్మినెంట్ కార్మికుడు చేసే శాస్వత స్వభావం కలిగిన పనిని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుడు చేస్తున్నాడు గనుక పర్మినెంట్ ఉద్యోగికి వర్తించేవన్నీ వీరికి వర్తించాలని అంటే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయటంలేదు. బ్రాండిక్స్ వంటి కంపెనీల్లో ఉన్న జీతాలను తగ్గించారు. హైర్ అండ్ ఫైర్ విధానం అమలు చేస్తున్నారు. నిరుద్యోగ సమస్యను అడ్డం పెట్టుకొని కార్మికుల శ్రమను దోపిడీచేస్తున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దుచేయాలని డిమాండ్ చేసారు. దేశవ్యాప్తంగా నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్న డిమాండ్తో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. సెప్టెంబరు



నెలంతా ప్రతి పరిశ్రమ, ప్రతి సంస్థకు వెళ్ళి నాన్ పర్మినెంట్ కార్మికులను కలిసి వారిని సిఐటియు నాయకత్వం చైతన్యం చేసింది గనుక నేడు వేలాది మంది కార్మికులు రోడ్డు ఎక్కారన్నారు. తక్షణమే ప్రభుత్వం వీరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ విశాఖపట్నం లాంటి భారీ పరిశ్రమ, ప్రభుత్వరంగంలో ఉండే పరిశ్రమల్లోనే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండటం లేదని మరి ప్రైవేట్రంగంలో ఏరకంగా ఉంటుందో ఊహించుకుంటే భయంగా ఉందన్నారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్, 28డేస్, పీస్రేట్, టైంస్కేల్, గౌరవవేతన ఉద్యోగులని ముద్దుపేర్లు పెట్టి కార్మికులకు చట్టాలను అమలు చేయకుండా, పర్మినెంట్ కాకుండా చేయకుండా చేసారని విమర్శించారు. మున్సిపల్, రవాణా, యూనివర్శిటీలు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు, పరిశ్రమలు ఇలా అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో కార్మికులకు ఉద్యోగ భద్రత లేదన్నారు. తక్షణమే కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమానపనికి సమానవేతనం,26వేల జీతం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోర్టు , రైల్వే, కోరమాండల్,ఆర్టిసి,విశాఖ డెయిరీ,ప్రభుత్వ హాస్పిటల్స్,108, విద్యుత్, వివిధ రంగాలనుండి కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటరెడ్డి, బి.జగన్, యు.రాజు,నూకరాజు, ఎం.సుబ్బారావు, పి.మణి, టి.నూకరాజు, డి.కొండమ్మ, పి.వెంకటరావు, అప్పలనాయుడు, తులసీరాం ఒ.అప్పారావు, కె.పెంటారావు, నరేష్, జి.అప్పలరాజు,బి.వెంకటరావు,సితాలక్ష్మి, అనసూయ, రాజకుమార్,రమణ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

### సోలిడార్ పాఠశాలలో విద్యార్థులతో బతుకమ్మ ఆడిన సభ్యులు

### బతుకమ్మ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు






దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ తెలంగాణలో బతుకమ్మ సంబరాలకు గొప్ప ప్రత్యేకత ఉందని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో సోలిడార్ తెలంగాణ స్కూల్లో మూగ, చెవిటి విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు బతుకమ్మ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి దేవరకొండ వాస్తవ్యులు సముద్రాల వనజ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని ఆమె అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తారని ఆమె అన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ బతుకమ్మ అద్దం పదుతోందని అన్నారు.పిల్లలు బతుకమ్మ పాటలుపాడుతూ, ఆడుతూ సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రకృతితో మమేకమైన మన తెలంగాణ పండుగ బతుకమ్మను పండుగను మన సంస్కృతి సంప్రదాయాలనుభావితరాలకు అందించాలని చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రపంచ నలుమూలల లో మన తెలంగాణ ఖ్యాతిని చాటాలని అని ఆమె తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికిచేరి ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకుమంచిపేరుతీసుకరావాలని తెలియజేశారు. పిల్లల ఆనందం, సంతోషం కొరకు ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రధా నోపాధ్యా యులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కార్యదర్శి అలివేలు మంగ, కోశాధికారి మిరియాల మధుబాల, వైభవ్ డ్రెస్సెస్ మమత, నారని బాలమణి, శిరందాసు సుదర్శన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి సిద్ధమైన రంగురంగు

## పువ్వుల్లాగా మనమంతా ఐక్యమత్యంగా ఉండాలి

### - విద్యార్థులతో బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30:-మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ ఆదిత్య స్కూల్లో సోమవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్ర పండుగ, సంప్రదాయ పండుగ, మన ఇంటి ఆడపడుచుల పండుగ బతుకమ్మ గొప్ప పండుగను రెండు రోజుల ముందుగానే విద్యార్థులతో కలసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఐక్యమత్తంగా ఉండాలి బతుకమ్మలో ఎలాగైతే రంగు రంగుల, రకరకాల పూవులతో అలంకరిస్తారో అలాగే మనందరం కుల, మత, వర్గ విబేధాలు లేకుండా కలసిమెలసి ఉండాలన్నారు. సంప్రదాయ పండుగలను నిర్వహిస్తూ విద్యార్థులకు సంప్రదాయాలను తెలియజేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మహేశ్వరం చంద్రమౌళి మృతి బాధాకరం

## దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణానికి చెందిన మహేశ్వరం చంద్రమౌళి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో చంద్రమౌళి మృతి దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచంద్రమౌళి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, తదితరులు ఉన్నారు.






## ఇందిరా పార్క్ ప్రజా ప్రతినిధుల 24 గంటల

## సాధన దీక్షలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలిపిన

### సంస్థాన్ మండల బిజెపి ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమంలో పాల్గొని రైతులకు మద్దతు తెలుపుతూ ప్లే కార్డును ప్రదర్శించిన నారాయణపురం మండల బిజెపి ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి రైతన్నలను మోసం చేసిందని అన్నారు ఒకే సంతకంతో 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తానని నాడు రేవంత్ రెడ్డి వరంగల్ రైతు డిక్లరేషన్ లో హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి రైతాంగాన్ని మోసం చేశారని అన్నారు.రైతుల ఓట్లతో గద్దెనెక్కి వాళ్లనే మోసం చేశారని ఆగ్రహం వ్యక్తులు చేశారు మరి అదే రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్



## నూతన మండల విద్యాధికారికి ఆత్మీయ సన్మానం

సంస్థాన్ నారాయణపూర్, సెప్టెంబర్ 30( వార్త మిర్రర్)యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద నూతనంగా మండల విద్యాధికారిగా నియమించబడిన గోలి శ్రీనివాసులు కి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు తెలుపుతూ ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఉన్నత పాఠశాల పుట్టపాక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. హనుమంతు,ఉన్నత పాఠశాల జనగాం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కత్తులు ఉదయ,మండల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు గంటెపాక యాదగిరి, ఎన్. చిన్న ఎల్లయ్య ,ఎం. రాజేశ్వరి , కె.విజ యరాణి, డీ.ఉమామహేశ్వరి, బి. కిష్టయ్య , సిహెచ్. సునీత, ఎం.గణేష్,బి.మంజుల దశరథ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ మహిళలకు మీరిచ్చే గౌరవం ఇదేనా కేటీఆర్ ....

## దాసు సురేశ్ - అధ్యక్షులు , బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...బీసీ మహిళ అయినా కొండా సురేఖను టిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం అసభ్యకరంగా ట్రోల్ చేస్తూ మెదక్ ఎంపీ రఘునందన్ బహుకరించిన నూలుమాలను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ అవమానించడం ఈ వర్గపు మహిళల మనోభావాలను తీవ్రంగా అవమానించడమేనని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తీవ్రంగా మండిపడ్డారు. ఇదే పరిస్థితి కేటీఆర్ సోదరికి ఎదురైతే ఏ విధంగా ఉండేదని ప్రశ్నించారు.. సిరిసిల్లలో చేనేత వర్గపు ఓట్లతో గద్దెనెక్కిన కేటీఆర్ ఆ వర్గపు మహిళను అవమానించడం దురదృష్టకరమని ,మంత్రి కొండా సురేఖకు జరిగిన అవమానం తెలంగాణలోని సమస్త మహిళా లోకానికికానికి చేనేత వర్గానికి ,బీసీ వర్గానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామన్నారు..ఈ ఇష్యూ పై వెంటనే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సాక్షిగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ..పార్టీలపరంగా ఏదైనా అంశాలు ఉంటే విమర్శించుకోవాలి కానీ ఇలా వ్యక్తిగతంగా మంత్రిగా ఉన్న ఒక బీసీ మహిళ పైన సోషల్ మీడియా వేదిక ద్వారా దాడి చేయడం హేయమైన చర్య అని, ఇది భవిష్యత్తు తరాలకు ఎలాంటి సందేశం టిఆర్ఎస్ ఇవ్వదల్చుకుంది అని నిలదీశారు. చేనేత జౌళి శాఖకు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ హయాంలో మరణించిన 400 మంది చేనేత కార్మికుల వితంతు మహిళల ఆక్రోశానికి లోనై అధికారానికి దూరమైనా కేటీఆర్ దొర పోకడలు మానడం లేదని ,తక్షణమే కొండా సురేఖకు క్షమాపణ చెప్పకపోతే చేనేత మహిళా కార్మికులతో కేసీఆర్ ఫాం హౌస్ ను , కవిత ఇంటిని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు..తమ వర్గపు మనోభావాలను దెబ్బతీస్తే ఎంతటి దారునానికైనా వెనుకాడమని దాసు సురేశ్ హెచ్చరించారు

## విశ్వశాంతి పాఠశాలలో భగవద్గీత సత్సంగం తరగతులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని స్థానిక విశ్వశాంతి పాఠశాలలో భగవద్గీత సత్సంగం తరగతులను ఆధ్యాత్మిక వాతావరణంలో దైవచింతన భావనతో ప్రభుజి నందగోపాల్ ఆనందదాస్ అధ్వర్యంలో ప్రతివారం నిర్వహించడం జరుగుతుంది.ఈ తరగతుల సందర్భంగా స్కూల్ పిల్లలందరూ ఎంతో నిష్టగా జిజ్ఞాస ఆసక్తులతో చొరవ చూపుతూ మరీ శ్లోకాలు వాటి తాత్పర్యాలు నేర్చుకుంటున్నారు.ఇట్టి భగవద్గీత తరగతులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉండడం ఎంతో ఆనందిం చాల్సిన అంశం.పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ భగవద్గీత అనగానే మనందరికీ టక్కున గుర్తొచ్చే క్రిష్ణార్జునులు.. పురాణాల ప్రకారం కురుక్షేత్ర యుద్ధం సమయంలో అర్జునుడికి క్రిష్ణుడు గీతను ఉపదేశం చేసినట్లు చాలా మందికి తెలుసు. అయితే తన కంటే ముందే గీత ఉపదేశం మరొకరు చేశారు. మహర్షి వేద వ్యాసుని ఆదేశాల మేరకు వినాయకుడు మహాభారత గ్రంథాన్ని రచించారు. ఈ సమయంలో వ్యాసుడు వినాయకుడకి గీతా బోధన చేశాడు. శ్రీ వినాయకుడితో పాటు మహర్షి వేద వ్యాసులు తన శిష్యులైన వైషాంపాయనుడు, జైమిని, పాలసంహితులకు మహాభారతంలోని లోతైన రహస్యాలను ఉపదేశించారు. అంతేకాదు మహర్షి వ్యాసుని ఆదేశం మేరకు వైషాంయపనుడు జనమేజయుడికి మహాభారతం గురించి వివరించాడు. ఈ సమయంలోనే తనకు మహాభారతం బోధించాడు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమేష్ చైతన్యదాస్, నర్సయ్య ప్రభు, బాలాజీ దాస్ ప్రభు మరియు పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత విద్యాన్వేస్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,సంజన, రజిత, మనీశా, స్రవంతి ,శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపల్ కమిషనర్

## జానకిరామ్ పై ఓయూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30.......మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ పై ఓయూ పోలీస్ స్టేషన్ లో అతని భార్య కళ్యాణి ఫిర్యాదు చేశారు. పోలీసుల కథన%శీ% ప్రకారం.జానకిరామ్ మరో మహిళను పెళ్లి చేసుకున్నాడని భార్య కళ్యాణి ఫిర్యాదు చేశారు.భర్త పెళ్లి విషయం తెలవడంతో భార్య కళ్యాణి నిలదీశారు.దీంతో కళ్యాణిని కారులో తీసుకెళ్లిన భర్త జానకిరామ్.కళ్యాణి కుటుంబ సభ్యులు డయల్ 100 కు సమాచారం ఇవ్వడంతో హబ్సిగూడ వద్ద జానకిరామును ఓయు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ ఇప్పటివరకు మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడని ఫిర్యాదు లో భార్య కళ్యాణి పేర్కొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు శుభవార్తపై హర్షం వ్యక్తం

## ఓబీసీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 30 :( వార్త మిర్రర్ )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చని ఖరారు చేయడం హర్షనీయమని యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ సంయుక్త కార్యదర్శి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా మరెన్నో కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు సాగుతూ ప్రజల్లో మంచి ప్రభుత్వంగా గుర్తింపు తేవాలని కోరారు సీఎం కి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ

### జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 అస్తిత్వ సంకేతం బతుకమ్మ ముందస్తు సంబురాలు సోమవారం జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంబరాన్ని తాకాయి. బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథిలుగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత లు పాల్గొన్నారు. విద్యార్థినుల ఆటపాటలు ఆహుతులను ఎంతగానో అలరించి ఉత్సాహపరిచారు. మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ దేవతలను పూలతో పూజిస్తే, ఆ పూలనే పూజించి గౌరవించే సంస్కృతి సంప్రదాయాలు మన తెలంగాణలో ఉన్నాయని, బతుకమ్మ పండుగ ద్వారా ప్రపంచవ్యాప్తంగా తెలంగాణకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందని, ఇది ఒక విశిష్టమైన సాంస్కృతిక వారసత్వమైన పండుగ అని, ఈ పండుగను విద్యార్థులు కోలాహలంగా ఆనందంగా ఆడుతూ ఉంటే రంగురంగుల పూలన్నీ ఒక చోట చేరినట్టుగా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్ర సాధనలో బతుకమ్మ స్ఫూర్తినిచ్చిందనీ గుర్తు చేశారు. తెలంగాణ సమాజానికి సింగిడి లాంటిది బతుకమ్మ అని, సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ అంటూ ప్రకృతిని మహిళలని గౌరవించే ఉదాత్త సంస్కృతి నిదర్శనం అన్నారు. తెలంగాణ సంస్కృతిని ఇక్కడ జీవన విధానాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ సామాజిక సాంస్కృతిక ప్రాకృతిక సౌందర్యానికి సముచిత ఉదాహరని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ, బతుకమ్మ పూలను ఒక్కొక్క మెట్టు పేర్చిపై అంతస్తులో గౌరీ దేవతను కూర్చోబెట్టినట్టుగా విద్యార్థులు తమ సమస్యలను అధిగమిస్తూ ఒక్కొక్క మెట్టు పైకి వస్తూ జీవితంలో శిఖరాయమానంగా నిలిచి ఉండాలని మాజీ జెడ్పీ చైర్ పర్సన్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షురాలు దావ వసంత తెలిపారు. ప్రకృతిని దైవంగా భావిస్తూ... ప్రకృతి సంరక్షించుకోవాలన్న సందేశాన్ని తీసుకొచ్చే అంతర్లీన స్ఫూర్తిని అందించే గొప్ప పండుగ అని స్త్రీ వైద్య నిపుణులు సిపిడిసి సెక్రటరీ జి.శ్రీలత వెల్లడించారు. బతుకమ్మ పూల పండుగ మహిళల్లో ఉన్న ఐక్యతను చాటి చెప్పుతున్నదని ఈ మహిళా ఐక్యత



స్ఫూర్తిదాయకమని మున్సిపల్ కౌన్సిలర్ చుక్కా నవీన్ అన్నారు. విద్యార్థినులు కళాశాల అధ్యాపక సిబ్బంది, సాంప్రదాయక వస్త్రాలను ధరించి, జతకట్టి ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అంటూ ప్రకృతిని దైవంగా భావిస్తూ రంగురంగుల పూలను పేర్చి బతుకు అమ్మ అంటూ దీవించే బతుకమ్మ పండుగ గునుగు చామంతి తంగేడు బంతి పట్టుకుచ్చులు గోరింటా రకరకాల రంగుల పూలతో అందంగా పేర్చి లయబద్ధంగా సర్వాంగ సుందరంగా కళాశాల ప్రాంగణమంతా శోభిల్లేలా సంబరాలు సాగాయి. చప్పట్లతో బతుకమ్మను ఆడారు. ఆట పాట రంగవల్లికలతో కళాశాల మైదానం సకల వర్ణాలతో అలరారింది. ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో కళాశాల మహిళా సాధికారత విభాగం ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలలో మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త శ్రీమతి వాసవి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీస్ అధికారులు సంగీతారాణి, సుజాత, శ్రీలత అధ్యాపకులు డాక్టర్ జమున సునీత, జ్యోత్స్న, సమత, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, డాక్టర్ ప్రమోద్ కుమార్, రహీం, వరప్రసాద్ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, ప్రజాప్రతినిధులు పూర్వ విద్యార్థులు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. కళాశాల ప్రగతి పథంలో ముందుకు సాగాలని, తమ వంతు సహాయం చేస్తామని అతిథులు పేర్కొన్నారు.

## డిఎస్సీ పలితాలలో సంస్థాన్ యువతి జిల్లా మొదటి స్థానం



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 30 :( వార్త మిర్రర్)

ఈ రోజు ప్రకటించిన డి ఎస్సీ పరీక్ష ఫలితాలలో సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంనికి చెందిన గుర్రం చంద్రకళ యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి స్థానం సంపాదించిది. 100 మార్కులు గాను 83 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానం దక్కించుకున్న చంద్రకళ తల్లిదండ్రులు గుర్రం నర్సింహా మన్నెమ్మ దంపతుల కుమార్తె. చంద్రకళ కి మొదటిస్థానం దక్కించు కోవడంపట్ల పలువురు అభినందించారు.



## ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు బిజెపి పార్టీలోనే

## రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా సభ్యత్వ ప్రముక్ తుల వీరేందర్ గౌడ్

దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ :జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశం సోమవారం నాడు దేవరకొండ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లగొండ జిల్లా సభ్యత్వ ప్రముక్ తుల వీరేందర్ గౌడ్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ భరతమాత సేవలో దేశం కోసం ధర్మం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నైతిక మద్దతు అందజేసే విధంగా ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పనిచేసే విధంగా ముందుకు పోవాలని దేవరకొండ నియోజకవర్గం లో అత్యధికంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని కార్యకర్తలను కోరారు.ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినా పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతెం కరుణాకర్, మండల అధ్యక్షులు పబ్బు సైదులు సాంబశివ గౌడ్ సభ్యత్వ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## 100 రూపాయలు కట్టు ,

## రెండు మేక పొట్టేలు, మద్యం బాటిల్ పట్టు దసరా బంపర్ ఆఫర్




మిర్యాలగూడ సెప్టెంబర్ 30:- (వార్త మిర్రర్) వంద కట్టు మేకపోతు కొట్టు దసరా బంపర్ ఆఫర్ ను ప్రజలు నమ్మించి మోసగించేందుకు వాట్స్ యాప్ గ్రూపు, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచరంలోకి తీసుకొచ్చారు. కొంతమంది దసరా ఉత్సవాలు అదునుగా భావించి గ్రామ ప్రజలు, బంధు మిత్రులకు దండం పెట్టీ దసరా బంపర్ ఆఫర్, జెర్రిపోతుల వారి దసరా ధమాకాలో వంద రూపాయలు కట్టు మేకపోతు, గొర్రెపోటేళ్లు పట్టు కెళ్లు అని ప్లెక్సీలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అయితే బంపర్ ఆఫర్ డ్రా అక్టోబర్ 10 గంటలకు బొడ్రాయి వద్ద తీస్తారని మొదటి బహుమతిగా మేకపోతు, రెండో బహుమతిగా 2 పేపర్ ఫుల్ బాటిల్స్, మూడో బహుమతిగా బ్లెండర్స్ ప్రైడ్ 2 ఫుల్ బాటిల్స్, నాలుగో బహుమతిగా రెండు కోడి పుంజులు, ఐదో బహుమతిగా బీర్ల కాటన్ ఇస్తామని పేర్కొన్నారు. జెరిపోతుల వారి దసరా ధమాకాలో అక్టోబర్ 10 మధ్యాహ్నం లక్కీ డ్రా తీస్తారని గెలిచిన వారికి గొర్రె పొట్టేలు మాత్రమే ఇస్తామని పేర్కొన్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో గమనించిన ఒన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ మాట్లాడుతూ ఇలాంటి ఆఫర్లు, ధమాకాలకు ప్రజలు మోసపోవద్దని కోరారు. మిర్యాలగూడ పట్టణం పరిసరాల్లో ఇలాంటి ప్రకటనలకు ఆకర్షింప బడి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఎవరు ఏమైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు తెలియ జేయాలని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## నూతన ఎంఈఓ ను సత్కరించిన మాదిగ ఉద్యోగుల సమైక్య:

దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ :నేరేడు గోమ్ము మండల నూతన విద్యాధికారి బాధ్యతలు చేపట్టిన వంటేపాక రఘు ను సోమవారం నాడు దేవరకొండ పట్టణంలో మాదిగ తుగుల సమైక్య దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన మండల విద్యాధికారి రఘును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాదిగ ఉద్యోగుల సమైక్య డివిజన్ అధ్యక్షులు పులికంటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఆర్. బాలరాజ్, సీనియర్ నాయకులు ఏపీఎం నాగ లీల, సీనియర్ నాయకులు పల్లేటి ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



## కండరాల క్షీణత బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 30

కండరాల క్షీణత వ్యాధి అవగాహన మాసం సెప్టెంబర్ ని పురస్కరించుకొని సివియర్ డిసబలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లాకు చెందిన చౌటుప్పల్ మండలం ఉన్న కండరాల క్షిణిత బాధితులకు చౌటుప్పల్ ఏసీపిపి మధుసూదన్ రెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులు వారి చేతుల మీదుగా కండరాల క్షీణత బాధితులకు ఒక్కొక్కరికి ఆరుగురికి 2000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు..

## మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ-1 గా లోకేష్ కుమార్



మిర్యాలగూడ సెప్టెంబర్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-1 గా పి. లోకేష్ కుమార్ సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక ఎస్ఐ మాత్రమే ఇద్దరు నియమితులయ్యారు. ఎస్ఐ - 2బాధ్యతలు నిర్వహించాలని స్థానానికి కేటాయించారు .

## చింతపల్లి లో ఏసీబీ వలలో పశువైద్యాధికారి



చింతపల్లి సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ ::చింతపల్లి మండల కేంద్రంలో పశువైద్యాధికారి గా విధులు నిర్వహిస్తున్న జిజే పాల్ రూ. 6000/- రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. వివరాల్లోకి వెళితే.. నసర్లపల్లి గ్రామానికి చెందిన ఓ రైతుకు గేదెల బ్యాంకు లోన్(పదిలక్షల) కొరకు.. హెల్త్ సర్టిఫికెట్ అవసరం పడింది. కాగా ఆ రైతు వాటి హెల్త్ సర్టిఫికెట్ కోసం చింతపల్లి మండల కేంద్రంలో పశువైద్యాధికారి వద్దకు వెళ్లాడు. అయితే రైతుకు హెల్త్ సర్టిఫికెట్ ఇవ్వడం కోసం రూ.8 వేల లంచం డిమాండ్ చేశాడు. ఆ రైతు తన దగ్గర 8,000/- రూపాయలు లేవని.. రూ 6 వేలు మాత్రమే ఉన్నాయని చెబుతూ.. లంచం డబ్బులు పశు వైద్యాధికారి జిజే పాల్కు ఇచ్చారు. ఈ క్రమంలో రూ. 6000/-లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులకు అతన్ని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ రైడ్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ జగదీశ్ చంద్ర, ఇన్స్పెక్టర్లు వెంకట్రావు, రామారావు పాల్గొన్నారు.



## సోలిడార్ పాఠశాలలో విద్యార్థులకు డ్రస్సులు పంపిణీ

### వనం శ్రీనివాస్ మమత లు అభినందించిన సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి

కొండ మల్లేపల్లి సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ :::::

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోలిడార్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర నేతృత్వంలో దేవరకొండ పట్టణానికి చెందిన వనం శ్రీనివాస్ మమత లు పాఠశాలలో 40 విద్యార్థులకు డ్రస్సులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సభ్యులంతా బతుకమ్మ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ పాఠశాలలో బాలికలకు డ్రస్సులు పంపిణీ చేసిన వనం శ్రీనివాస్ మమతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసం, గౌరవం మరియు స్వీయ-నియంత్రణతో తమ జీవితాలను అందంగా గడపలని ఆమె అన్నారు.ప్రత్యేకమైన సమాజంలోని ఒక ప్రత్యేక విభాగానికి సానుభూతి, ఏకీకరణ, సాధికారత యొక్క శక్తిని విద్యార్థులు అవలంబించాలనీ ఆమె తెలిపారు.విశేష విద్యార్థులు వారి వారి పనులపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించలని అని ఆమె అన్నారు..ఈ కార్యక్రమంలో వారితోపాటు కార్యదర్శి అలివేలుమంగ కోశాధికారి మిరియాల మధుబాల, నారని బాలమని, శిరందాసు సుదర్శన్, సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధ్రువపత్రాల పంపిణీ

మందమర్రి సెప్టెంబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు.సోమవారం మున్సిపాలిటీ ఫరిధిలోని 18 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ లు జావిద్ ఖాన్, బూడిద శంకర్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహా లక్ష్మి పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు గ్యాస్ రాయితీ ధ్రువపత్రాలను అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐకెపి టిఎంసి రఘురాం, నాయకులు రెడ్డి ఐలయ్య, వేముల శ్రీనివాస్,సమ్మయ్య, సావిత్రి,మెప్మా ఆర్పి రమ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

మందమర్రి సెప్టెంబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు పిలుపుమేరకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ల ఆదేశాల మేరకు పట్టణంలో సోమవారం మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని మాట్లాడుతూ, ఈ సభ్యత్వం ఐదు సంవత్సరాల వరకు పని చేస్తుందని తెలిపారు. ప్రతి మహిళ 100 రూపాయల రుసుము చెల్లించి, మహిళ కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, దీనికి నిదర్శనమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, మండ భాస్కర్, కడారి జీవన్ కుమార్, బూడిద శంకర్, మంకు రమేష్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పోచంపల్లి లక్ష్మీ, కళ, రమ, కవిత, ప్రసన్న నాయకులు తూముల శ్రీనివాస్, రవీందర్, సుధాకర్ లు పాల్గొన్నారు.




## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

మందమర్రి సెప్టెంబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజా పోరాటాల సారధి సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలు అక్టోబర్ 29, 30న పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాసభలు జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా సిపిఎం పార్టీ చేసిన పోరాటాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేసిన పోరాటాలపై చర్చించి, భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో, జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి, బీద ప్రజల పక్షాన సిపిఎం నిలిచిందని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన పోరాటాల్లో గత ప్రభుత్వం సిపిఎం నాయకత్వం 150 మందిపై నాయకులు, కార్యకర్తలపై పలు అక్రమ కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ప్రజల తరపున సిపిఎం చేసే పోరాట కార్యక్రమం రూపొందించేందుకు నిర్వహించు మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు హాజరై, విజయవంతం చేయడంతో పాటు మహాసభల విజయవంతానికి ఆర్థిక, సహాయ సహకారాలు అందించి, సిపిఎం చేసే పోరాటాలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, పట్టణ నాయకులు మారపాక తిరుపతి, దూలం అంజలి, సిహెచ్ కుమార్ లు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా బిఆర్ఎస్ పార్టీ

### - బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్

మందమర్రి సెప్టెంబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీకి వెన్నుముక గా నిలుస్తున్న పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ నేత డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతి చెందగా సోమవారం పట్టణంలో కార్యకర్త కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా రెండు లక్షల రూపాయల చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేయడం జరిగిందని, కార్యకర్త కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్, బిఆర్ఎస్ నేత పారిపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు బడికెల సంపత్ వంశీకృష్ణరావు, రవి, తిరుపతి లు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలి

### -సత్ప్రవర్తన మెలిగితే రౌడి షీట్ తొలగింపు -

### -బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ -



మందమర్రి సెప్టెంబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడి నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన ప్రవర్తన కలిగి ఉండాలని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ కోరారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో ఉన్నవారిపై రౌడీ షీట్ తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు.రౌడీ షీటర్లు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని ఆయన హితవు పలికారు.గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో సత్ప్రవర్తన కలిగి హుందాగా జీవించాలని సూచించారు.నేరస్తులు తొందరపాటులో నేరాలకు పాల్పడటం మూలంగా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మంచిగా మారాలని లేకుంటే రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను నాశనం చేస్తుందన్నారు. డాక్టర్ పిల్లలు డాక్టర్లుగా, పోలీస్ అధికారుల పిల్లలు పోలీస్ అధికారులు అవుతున్నారని రౌడీ షీటర్ల పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా మారుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రౌడి షీటర్లు తమ నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.రౌడీ షీట్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అదే సందర్భంలో వారు చేసే మంచి పనులు కూడా షీట్ లో నమోదు చేసి వారు మారేందుకు అవకాశం ఇస్తామని పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగిస్తామన్నారు. రౌడీ షీటర్లు గతాన్ని మరిచిపోయి మారిన మనసుతో జీవితంలో ముందడుగు వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవగాహన లేకనే లాభాల వాటాపై దుష్ప్రచారం

### ఓటమిని తట్టుకోలేకనే ఏఐటియుసి పై విమర్శలు

### ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్ని నెరవేరుస్తాం

### ఎస్సిడబ్ల్యూసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



మందమర్రి సెప్టెంబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి 2023-24లో వచ్చిన లాభాలవాటపై కొన్ని కార్మిక సంఘాల నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతూ, దుష్ప్రచారం చేస్తున్నారని, 2009 నుండి 2024 వరకు వచ్చిన లాభాల వాటాపై ఏఐటీయూసీకి స్పష్టత ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణి ఏరియాలోని కేకే 5 గని పై సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా లాభాల వాటా విషయంలో టిబిజికెఎస్ నాయకులు, వారి యూనియన్ సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక, ఎన్నికలు గెలిచినా ఏఐటీయూసీ పై కావాలనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో వారు గుర్తింపు సంఘంగా ఉన్న పది సంవత్సరాల కాలంలో ఏనాడు కార్మిక సమస్యల కోసం పోరాటం చేయకుండా, సింగరేణికి ఆర్థికంగా నష్టం చేసి, నేడు ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కార్మికుల కోసం నిరంతరం శ్రమించే ఏఐటియుసి పై విమర్శలు చేస్తే, కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదని తెలిపారు. అదేవిధంగా ఆదివారం పిఎల్ఆర్ బోనస్ పై నాలుగు జాతీయ కార్మిక సంఘాలతో ఢిల్లీలో జరిగిన చర్చల్లో పిఎల్ఆర్ బోనస్ 93,750 రూపాయలు చెల్లించుటకు ఒప్పందం కుదిరిందని, ఇది గత సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ కంటే 8750 రూపాయలు అధికమని తెలిపారు. త్వరలో నిర్వహించు సమావేశాలలో పెర్క్ పై ఐటి మినహాయింపు గురించి చర్చిస్తామని, అదేవిధంగా ఇచ్చిన హామీలు నెరవేస్తామని తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటిగా నెరవేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గని కి చెందిన యువ ఉద్యోగులు 30 మంది సీతారామయ్య సమక్షంలో యూనియన్లు చేరగా, వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బానోతు నాగేశ్వర్ నాయక్, పి బానయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు విక్రమ్ సింగ్, వరప్రసాద్, కుమారస్వామి, పిట్ కార్యదర్శిలు గాండ్ల సంపత్, మర్రి కుమార్, కే శ్రీనివాస్ యాదవ్, నాయకులు మేకల సంతు, ప్రేమ్ లాల్, ఎస్ కొండయ్య, పారిపెల్లి రాజేశం, రాజేశ్వర్ రావు, భూక్యా రాజేందర్, చందు, కాసం సమ్మయ్య, ఉదరి శ్రీకాంత్, భూక్యా తిరుపతి, భగవాన్ రెడ్డి, ఓ శ్రీకాంత్, నక్క స్వర్ణలత, యు అనూష, కుంట స్రవంతి లు పాల్గొన్నారు.



### లోపభూయిష్టమైన నిబంధనలు సరైనవి కావు

### హెచ్ఎంఎస్ నాయకులు పార్వతి రాజిరెడ్డి, జే శ్రీనివాస్

మందమర్రి సెప్టెంబర్ 30: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణిలో పనిచేస్తున్న అత్యవసర సిబ్బందికి లోపభూయిష్టమైన నిబంధనలు ఉండటం సరైనది కాదని, దానిని హెచ్ఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ లు తెలిపారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో అత్యవసర సిబ్బందికి ఎన్-1, అలాగే పిహెచ్డి లో 50 శాతం అంటూ ఎన్-2అని పెట్టిన నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అత్యవసర పారామెడికల్ సిబ్బంది కార్మికులు ప్రాణాలను కాపాడే వృత్తిలో ఉన్నందున వారికి నిబంధనలు ఎత్తివేయాలని, అదేవిధంగా టెక్నీషియన్లకు, మైనింగ్, ఆపరేటర్లకు తదితర అత్యవసర సిబ్బందికి ఇటువంటి ఇబ్బందులు ఉండటం సరైనది కాదన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే వీటి పై చర్య తీసుకుని, ఈ నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకుడు వెల్ది సుదర్శన్, నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి, థామస్ లు పాల్గొన్నారు.

## నారాయణపూర్ పోలీసువారి హెచ్చరిక

కఠిన చర్యలు తప్పవు ఎస్సై జగన్ సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 30 :( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రంలోపట్టణంలో గాని గ్రామాలలో గాని దసరా పండుగసందర్భంగా కొంతమంది వ్యక్తులు లాటరీ పేరుతోప్రజలను మోసం చేస్తూ అక్రమ పద్ధతిలో డబ్బులుసంపాదించాలి అనే ఉద్దేశంతో 100,20099,51రూపాయలు కొట్టు మేక పట్టు మరియుగిఫ్ట్ నుపట్టు అని మభ్యపెట్టి అక్రమ దందా చేస్తున్నారు.ఇట్టి లాటరీ సిస్టం తెలంగాణ గవర్నమెంట్ చేతనిషేధించబడింది ఈ లాటరీ స్కీములను ఎవరైనా నిర్వహించి నట్లయితే వారి పైన చట్టపరమైన చర్య తీసుకోబడునుజి

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలయ్యేనా

### - సిపిఎం మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 30



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి నెలలు గడుస్తున్నా గాని ఇచ్చిన హామీల మీద ఎలాంటి దృష్టి పెట్టడం లేదు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆశ మిగిలించారు తప్ప గ్యారెంటీలు అమలయ్యే పరిస్థితి లేదు నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని మబ్బ పెడుతూ పూట గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి హైడ్రా మీదున్న దృష్టి ప్రజల మీద లేదు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ డిమాండ్ చేయడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ మీరు ఏవైతే అమలు చేస్తామన్న గ్యారెంటీలు ఉన్నాయో ఆ గ్యారెంటీలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ తరపున ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# డిఎస్సీ ఎస్జి టి ఫలితాల్లో మెరిసిన సంస్థాన్ ఆడబిడ్డలు

### జిల్లా మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటిన గుర్రం చంద్రకళ

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 30 :( వార్త మిర్రర్ )

నారాయణపురం మండలం నుండి నలుగురు యువతులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో సంస్థన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన యువతల సత్తా చాటారు. గుర్రం చంద్రకళ తండ్రి నరసింహ యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి స్థానం సంపాదించిది. ఉదావత్ ఇందిరా పో ర్లగడ్డ తండ 10వ స్థానంలో, చిలువేరు మౌనిక తండ్రి చిలువేరు సోమయ్య 14 వ స్థానంలో, బొడ్డుపల్లి మాలతి తండ్రి బొడ్డుపల్లి యాదయ్య 66 వ స్థానంలో ఎస్ జి టి ఉద్యోగాలు సాధించారు.. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సంస్థాన్ బిడ్డలకు అభినందనలు తెలిపారు




# ఆఫీసుకు రమ్మంటే ఉద్యోగుల సాకులు.. అమెజాన్ లో కూడా అంతే.

నిత్యం ఆఫీసుకు వెళ్లి సహోద్యోగులతో కలిసి పనిచేయడం, డ్యూటీ సమయం ముగిసిన తర్వాత ఇంటికి రావడం అందరికీ తెలిసిందే. అయితే కరోనా మహమ్మారి సమయంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఇంటి నుంచే పనిచేసే విధానం వచ్చింది. కరోనా సంక్షోభం ముగిసిన తర్వాత కూడా ఆ పద్ధతి కొనసాగింది. అయితే ఇప్పుడు పలు కంపెనీలు తమ ఉద్యోగులకు ఆఫీసులకు రమ్మని ఆదేశాలు జారీ చేస్తున్నాయి. నిత్యం ఆఫీసుకు వెళ్లి సహోద్యోగులతో కలిసి పనిచేయడం, డ్యూటీ సమయం ముగిసిన తర్వాత ఇంటికి రావడం అందరికీ తెలిసిందే. అయితే కరోనా మహమ్మారి సమయంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఇంటి నుంచే పనిచేసే విధానం వచ్చింది. కరోనా సంక్షోభం ముగిసిన తర్వాత కూడా ఆ పద్ధతి కొనసాగింది. అయితే ఇప్పుడు పలు కంపెనీలు తమ ఉద్యోగులకు ఆఫీసులకు రమ్మని ఆదేశాలు జారీ చేస్తున్నాయి. కానీ దీనికి ఉద్యోగులు ఆసక్తి చూపడం లేదు. తప్పించుకోవడానికి అనేక సాకులు చెబుతున్నారు. దీనికి అమెజాన్ సంస్థ ఉద్యోగులు కూడా అతీతంగ కాదు